తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలి


బాబాగూడలో సర్వే వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్‌ గౌతం


ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి చంద్రకళ తదితరులు

శామీర్‌పేట్‌: ఎలాంటి తప్పిదాలు లేకుండా వివరాలు నమోదు చేయాలని మేడ్చల్‌ జిల్లా కలెక్టర్‌ గౌతం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా తూంకుంట మున్సిపాలిటీ, బాబాగూడలో నిర్వహిస్తున్న సర్వేను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్‌ రాధిక గుప్తాతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి, సర్వే ప్రొఫార్మాలను పరిశీలించారు. సర్వేలో భాగంగా ఇంటి యజమాని, కుటుంబసభ్యులు స్వచ్ఛందంగా తెలిపే వివరాలను మాత్రమే నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు కలెక్టర్‌ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మమతా బాయి, అధికారులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ పరిధిలో..

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను స్పెషల్‌ ఆఫీసర్‌ చంద్రకళ (జిల్లా వ్యవసాయాధికారి), డిప్యూటీ స్టాటిస్టిక్స్‌ ఆఫీసర్‌ అశోక్‌, మున్సిపల్‌ కమిషనర్‌ ఎస్‌. భాస్కర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్‌ ఆఫీసర్‌ చంద్రకళ ఎన్యూమరేటర్లతో మాట్లాడి సర్వే చేస్తున్న తీరును అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ మేనేజర్‌ చంద్రశేఖర్‌, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సందడిగా సదర్‌ వేడుకలు


సదర్‌లో బహుమతులు ప్రదానం చేస్తున్న చైర్‌పర్సన్‌ పావనీజంగయ్య.


సదర్‌ వేడుకల్లో నృత్యం చేస్తున్న యాదవ యువకుడు


ఘట్‌కేసర్‌లో దున్నతో శంకరయ్యయాదవ్‌

ఘట్‌కేసర్‌: మున్సిపాలిటీలో సదర్‌ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్‌ చౌరస్తాలో యాదవ సంఘం ఆధ్వర్యంలో వేదికను ఏర్పాటు చేసి యాదవుల ఆరాధ్య దైవం శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. యాదవులు తమ దున్నలను అందంగా అలంకరించి విన్యాసాలు చేయించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పావనీజంగయ్య, మాజీ సర్పంచ్‌ యాదగిరియాదవ్‌, యాదవ సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు యాదగిరియాదవ్‌, మాజీ అధ్యక్షుడు రామకష్టయాదవ్‌, జంగయ్యయాదవ్‌, ముత్యాలుయాదవ్‌ హాజరై ప్రతిభ కనబరిచిన దున్నలు, వాటి యజమానులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వీరేందర్‌యాదవ్‌, శంకరయ్య యాదవ్‌, పరమేశ్‌యాదవ్‌, రాంచందర్‌యాదవ్‌, రమేశ్‌యాదవ్‌ పాల్గొన్నారు.

పూడూర్‌ గ్రామంలో..

మేడ్చల్‌రూరల్‌: పూడూర్‌ గ్రామంలో సదర్‌ వేడుకలు ఘనంగా జరిగాయి. యాదవ సంఘం, గ్రామ మాజీ సర్పంచ్‌ బాబుయాదవ్‌ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సదర్‌ వేడుకల్లో భాగంగా యాదవులు దున్నలను అందంగా ముస్తాబుచేసి మల్లన్న ఆలయంలో పూజల అనంతరం వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకల్లో మేడ్చల్‌ జిల్లా గ్రంథాలయాల సంస్థ, మేడ్చల్‌ మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ భాస్కర్‌యాదవ్‌, మండల బీఆర్‌ఎస్‌ పార్టీ అధ్యక్షుడు దయానంద్‌యాదవ్‌, పెద్ద గొల్ల ఎల్లంబాయి యాదవులను, దున్నలను సత్కరించారు. అనంతరం నిర్వహించిన దున్నల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కౌన్సిలర్‌ స్వామియాదవ్‌, నాయకులు మదుకర్‌ యాదవ్‌, శంకర్‌, లక్ష్మణ్‌ యాదవ్‌, రేగు నాగేశ్‌, దుండిగల్ల మహేందర్‌, మాజీ వార్డు సభ్యులు శశికుమార్‌ యాదవ్‌, శ్రీకాంత్‌, యాదవులు గోపాల్‌యాదవ్‌, మల్లేశ్‌యాదవ్‌, శ్రీశైలంయాదవ్‌, కృష్ణాయాదవ్‌, గ్రామస్తులు పాల్గొన్నారు.




పూడూర్‌లో సదర్‌ వేడుకల్లో మాజీ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ భాస్కర్‌యాదవ్‌, నాయకులు, దున్నపోతుల విన్యాసాలు

ముగిసిన క్రికెట్‌ టోర్నమెంట్‌


టోర్నమెంట్‌ ముగింపు కార్యక్రమంలో డ్రిఫ్ట్‌ సంస్థ డైరెక్టర్‌ జీవన్‌ మాథ్యూ తదితరులు

కీసర: క్రీడలను వేదికగా ఉపయోగించి మహిళ భద్రత, సాధికారతపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో యువతకు క్రికెట్‌ టోర్నమెంట్‌ నిర్వహిస్తున్నట్లు డ్రిఫ్ట్‌ సంస్థ డైరెక్టర్‌ జీవన్‌ మాథ్యూ అన్నారు. భోగారంలో రెండు రోజులుగా డ్రిఫ్ట్‌ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్‌ టోర్నమెంట్‌ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహిళల భద్రత, బలమైన మహిళ అనే సామాజిక అంశాన్ని ప్రోత్సహిస్తూ ఈ టోర్నమెంట్‌ నిర్వహించడం జరిగిందన్నారు. మంచి సమాజ నిర్మాణకోసం ఆటగాళ్లలో అవగాహన కల్పించడం దీని లక్ష్యమన్నారు. ఈ టోర్నమెంట్‌ క్రీడా స్ఫూర్తి మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతను కూడా చాటి చెప్పిందన్నారు. సమాజాన్ని ఉత్తేజపరిచే ప్రభావంతమైన కార్యక్రమాలను డ్రిఫ్ట్‌ సంస్థ కొనసాగిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌ చిరంజీవి, డాక్టర్‌, కమల చిరంజీవి, ఉషా, సంతోష్‌, పాస్టర్‌ సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

కొన్ని సర్వే నెంబర్లు నిషేధిత జాబితా నుంచి తొలగించాలి


ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న చైర్మన్‌ కొండల్‌రెడ్డి

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని సర్వే నెంబర్లను వక్ఫ్‌బోర్డు నిషేధిత జాబితాలో చేర్చిందని, వాటిని వెంటనే తొలగించాలని మల్కాజిగిరి పార్లమెంట్‌ సభ్యుడు ఈటల రాజేందర్‌కు చైర్మన్‌ కొండల్‌రెడ్డి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పోచారంలో సర్వే నెంబర్‌ 6, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో 5, 6, 56, 64, 66, 67, అన్నోజిగూడలో 28, 92, 844, 145, 146, 95, 90, 72, 73, 96, 97, 98, 99, 100, 94, 93, 89, 147, 843, 841, యంనంపేట్‌లో 17, కొర్రెములలో 27, 890, 670/1, 669, 667, 896, 423, కాచవానిసింగారంలో 120, ప్రతాపసింగారంలో 14, 202, 281, 235, 202/1 సర్వే నెంబర్లలో మొత్తం 64 ఎకరాల భూమిని వక్ఫ్‌ బోర్డు నిషేధిత జాబితాలో చేర్చిందన్నారు. ఈ సర్వే నెంబర్లను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అందుకు ఈటల సానుకూలంగా స్పందించారు. ఎంపీని కలిసిన వారిలో కౌన్సిలర్‌ మహేష్‌, నాయకులు సత్రి కాశయ్య, ఆకిటి బాల్‌రెడ్డి తదితరులున్నారు.

ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు


కేక్‌ కట్‌ చేస్తున్న మెదక్‌ ఎమ్మెల్యే రోహిత్‌రావు

మేడ్చల్‌: మెదక్‌ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పుట్టిన రోజును మేడ్చల్‌లో కాంగ్రెస్‌ నాయకులు ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహం వద్ద వేదిక ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే రోహిత్‌రావు పాల్గొని కేక్‌ కట్‌ చేశారు. నేతలు దండలు వేసి, కేక్‌ కట్‌ చేయించి బర్త్‌డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్‌, మున్సిపల్‌ చైర్‌పర్స్‌ దీపికానర్సింహారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు మల్లేష్‌గౌడ్‌, రమణారెడ్డి, పోచయ్య, మహేష్‌, శ్రీనివాస్‌రెడ్డి రామస్వామి, స్వామియాదవ్‌ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళి


మేడ్చల్‌ పట్టణంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్‌ నేతలు

ఘట్‌కేసర్‌: ఘనాపూర్‌, ఘట్‌కేసర్‌లో ఇందిరాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మున్సిపల్‌ చైర్‌ పర్సన్‌ పావనీజంగయ్య, కాంగ్రెస్‌ బీ బ్లాక్‌ అధ్యక్షుడు మహేశ్‌యదవ్‌, మాజీ సర్పంచ్‌ గోపాల్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ మున్సిపల్‌ అధ్యక్షప్రధాన కార్యదర్శి ముత్యాలు యాదవ్‌, రాధాకృష్ణముదిరాజ్‌, ఉపాధ్యక్షుడు నాగరాజ్‌ముదిరాజ్‌, డీసీసీ అంజనేయులు యాదవ్‌, చరణ్‌రెడ్డి, ఫరూక్‌, సంజీవరెడ్డి, నరేశ్‌గౌడ్‌, సత్తయ్యగౌడ్‌, పరమేశ్‌గౌడ్‌, అర్జున్‌, లక్ష్మయ్యగౌడ్‌, శ్రీనివాస్‌గౌడ్‌, భాస్కర్‌, సురేశ్‌, రాజుగౌడ్‌, మునీశ్వర్‌గౌడ్‌ పాల్గొన్నారు.

మేడ్చల్‌ పట్టణంలో..

మేడ్చల్‌: మేడ్చల్‌ పట్టణంలో ఇందిరా గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి కాంగ్రెస్‌ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ తొలి మహిళా ప్రధానిగా ఆమె చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవరాజ్‌, కొడె మహేష్‌, మేడ్చల్‌ మండల కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌ నర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


ఘనాపూర్‌లో నివాళులర్పిస్తున్న మహేశ్‌గౌడ్‌, గోపాల్‌రెడ్డి తదితరులు


రావల్‌కోల్‌ లో నివాళులర్పిస్తున్న ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్‌యాదవ్‌, నాయకులు

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో..

మేడ్చల్‌రూరల్‌: ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్‌ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. రావల్‌కోల్‌ గ్రామంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్‌యాదవ్‌ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్‌, మాజీ సర్పంచ్‌ ఈశ్వర్‌, నాయకులు శివనందు, నాగరాజు, సాయికుమార్‌గౌడ్‌, నరేశ్‌, బాబు, తదితరులు పాల్గొన్నారు.

కరీంగూడలో పౌర హక్కుల దినోత్సవం

కీసర: కరీంగూడలో కీసర తహసీల్దార్‌ అశోక్‌కుమార్‌ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం వాటివిలువల కోసం, రాజ్యాంగం ద్వారా లభించిన పౌర హక్కులు తదితర అంశాలపై గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కీసర ఇన్‌స్పెక్టర్‌ వెంకటయ్య, మాజీ సర్పంచ్‌ కొకుట్ల గోపాల్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

మేడ్చల్‌రూరల్‌: ప్రమాదవశాత్తు కాలుజారీ చెరువులో పడిన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఝార్ఖండ్‌కు చెందిన పప్పు కుమార్‌(34) మేడ్చల్‌ మండలంలోని బండమాదారం గ్రామ పరిధిలో ఇటాచీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం ఉదయం స్నానం చేసేందుకు గ్రామ చెరువు వద్దకు వెళ్లగా కాలు జారీ నీటిలో పడిపోయాడు. దీంతో నీటిలో మునిగి మరణించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలికి చేరుకున్న మేడ్చల్‌ పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

క్వారీ గుంతలో పడి యువకుడి గల్లంతు


మారుతి(ఫైల్‌)

కీసర: క్వారీ గుంతలో పడి ఓ యువకుడు గల్లంతయ్యాడు. కీసర ఇన్‌స్పెక్టర్‌ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం..సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కి చెందిన మారుతి(26) కొన్నేళ్లుగా కీసర సమీపంలోని వన్నిగూడలో ఉన్న శ్రీనివాస క్రషర్‌ ఇండస్ట్రీలో సూపర్‌ వైజర్‌గా పనిచేస్తూ కీసరలో ఉంటున్నాడు. శుక్రవారం సాయంత్రం క్రషర్‌ మిషన్‌ వద్దకు పనినిమిత్తం వెళ్లిన మారుతి శనివారం ఉదయం 6.30 గంటలకు తన మిత్రుడికి ఫోన్‌ చేసి తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు చెప్పాడు. అనంతరం క్రషర్‌ మిషన్‌ సమీపంలోగల క్వారీ గుంత వద్దకు వెళ్లి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న మారుతి బంధువులు, పోలీసులు క్రషర్‌ మిషన్‌ సమీపంలో వెతికగా క్వారీ గుంత సమీపంలో అతనికి సంబంధించిన ద్విచక్ర వాహనం, చెప్పులు లభించాయి. శుక్రవారం సాయంత్రం వరకు అతని కోసం బోట్లల్లో గజ ఈతగాళ్లతో తీవ్రంగా గాలించారు. అయినప్పటికీ ఆచూకి లభించలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో గేదెలు మృతి

ఘట్‌కేసర్‌: విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి చెందిన ఘటన ఘట్‌కేసర్‌ పీఎస్‌లో పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. బీబీనగర్‌ మండల మక్త అనంతారం గ్రామానికి చెందిన శ్రీశైలంయాదవ్‌ నిత్యం తన రెండు గేదెలను ఎదులాబాద్‌ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్‌ 223, 224లో గడ్డి మేపుతుంటాడు. కాగా శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు భూమిపై పడిఉన్న విద్యుత్‌ తీగలకు గేదెలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. బాధితులు వెంటనే పోలీసులు, విద్యుత్‌ అధికారులకు సమాచారమివ్వడంతో ఘటన చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వ హించారు. విద్యుత్‌ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే గేదెలు మృతి చెందాయని, ప్రభు త్వం తమకు నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నాడు.

సర్దార్‌ వల్లభాయ్‌ పటేల్‌ సేవలు చిరస్మరణీయం


అర్చన కాలనీలో నివాళులర్పిస్తున్న నేతలు

కీసర: సర్దార్‌ వల్లభాయ్‌ పటేల్‌ జయంతిని నాగారం మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్‌ చిత్రపటానికి మున్సిపల్‌ చైర్మన్‌ కొకుట్ల చంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో సుమారు 500 సంస్థానలను ఏకం చేసి భారతదేశంలో విలీనం చేసిన గొప్ప నాయకుడు సర్దార్‌ వల్లభాయ్‌ పటేల్‌ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌ మున్సిపాలిటీలో..

మేడ్చల్‌: సర్దార్‌ వల్లభాయ్‌ పటేల్‌ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ సమైక్యత దినోత్సవాన్ని మేడ్చల్‌ మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. పటేల్‌ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కౌన్సిలర్లు నివాళులర్పించారు. కిష్టాపూర్‌ అర్చన కాలనీలోని పటేల్‌ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అఖండ భారత్‌ కోసం పటేల్‌ చేసిన కృషిని నేతలు, వక్తలు కొనియాడారు.

వల్లభాయ్‌ పటేల్‌కు నివాళి

మేడ్చల్‌రూరల్‌: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మునిరాబాద్‌ గ్రామంలో సర్దార్‌ వల్లభాయ్‌ పటేల్‌ జయంతిని బీజేపీ నాయకులు నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్‌ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్‌ మల్లికార్జున్‌ముదిరాజ్‌ పటేల్‌ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్‌లు శ్రీనాథ్‌రెడ్డి, గణేశ్‌, నాయకులు రవిందర్‌గౌడ్‌, కృష్ణాగౌడ్‌, జంగారెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.


నాగారంలో..


నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

మహాత్మా జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలలో సంబరాలు



కీసర: తెలంగాణలోని సంక్షేమ గురుకులాల్లో డైట్‌, కాస్మొటిక్‌ చార్జీలు పెంచినందుకు కీసర ఓఆర్‌ఆర్‌ సమీపంలోని మహాత్మా జ్యోతిరావు పూలే డిగ్రీ మహిళా కళాశాల మేడ్చల్‌, హైదరాబాద్‌ నందు ప్రిన్సిపాల్‌ జి. వనజాత ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థు లు అధ్యాపకులతో కలిసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌ వనజాత మాట్లాడుతూ..సంక్షేమ గురుకులాల్లో ప్రభుత్వం డైట్‌, కాస్మొటిక్‌ చార్జీలు పెంచినందుకు తెలంగాణ ప్రభు త్వానికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా సంస్థల సెక్రటరీ సైదులుకు కృతజ్ఞతలు తెలిపారు.

మిఠాయిలు, జ్యూట్‌ బ్యాగుల పంపిణీ


మిఠాయిలు పంపిణీ చేస్తున్న చైర్మన్‌ కొండల్‌రెడ్డి

పోచారం: దీపావళి సందర్భంగా మున్సిపల్‌ సిబ్బందికి చైర్మన్‌ కొండల్‌రెడ్డి మిఠాయిలతో పాటు జ్యూట్‌ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్‌ మాట్లాడుతూ.. దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్‌ ఇంజినీర్‌ సాయితేజ, సూపర్‌వైజర్లు గాంధారి అశోక్‌, పత్తెపు సదానంద్‌, వినోద్‌రెడ్డి, శ్రీనివాస్‌, మున్సిపల్‌ సిబ్బంది పాల్గొన్నారు.

అంబరాన్నంటిన దీపావళి సంబరాలు


బాణాసంచాలు పేలుస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి, కుటుంబసభ్యులు


ఘట్‌కేసర్‌లో బాణాసంచా కాలుస్తున్న దృశ్యం

మేడ్చల్‌: దీపావళి పండగను మేడ్చల్‌ మున్సిపాలిటిలో, మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా జరుపుకొన్నారు. పండగ సందర్భంగా వ్యాపార వాణిజ్య సముదాయాల్లో, ఇళ్లల్లో ఘనంగా లక్ష్మీ పూజలు నిర్వహించారు. ప్రమిదలను వెలిగించి సాయంత్రం ఇళ్ల ముందు పెట్టి దీపావళిని నిర్వహించుకున్నారు. బొమ్మల కొలువులు ఏర్పాటు చేసి లక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించారు. బాణాసంచాలు పేల్చి సంబరాలను ఘనంగా జరుపుకొన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి బోయిన్‌పల్లి నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి బాణాసంచాలు పేల్చి పండగను వైభవంగా జరుపుకున్నారు. కొన్ని వర్గాల వారు శ్మశానాల్లో తమ పెద్దల సమాధి వద్ద ప్రత్యేక పూజలు చేసి టపాసులు కాల్చారు.

ఘట్‌కేసర్‌లో..

ఘట్‌కేసర్‌: మున్సిపాలిటీలో దీపావళి పర్వదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇళ్లు, దుకాణాలను పూల దండలు, అరటి, మామిడి ఆకులు, అందమైన విద్యుత్‌ దీపాలతో అలంకరించారు. ధన లాభం కలగాలని లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. యువత ఇళ్ల ముందర దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చారు.


ఘట్‌కేసర్‌లో బొమ్మల కొలువు

గుండ్లపోచంపల్లిలో..

మేడ్చల్‌రూరల్‌: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలతో పాటు మండలంలోని గ్రామాల్లో ప్రజలు దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఇళ్లలో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్ల ముందు దీపాలు ఉంచి అందంగా ముస్తాబు చేశారు. వ్యాపారస్తులు తమ దుకాణాల్లో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంచారు.


గుండ్లపోచంపల్లిలో..